MARKING SCHEME AND KEY
SQP TELUGU – TELANGANA (189) CLASS XII
FOR THE ACEDEMIC YEAR 2022 -23
{TEXT BOOK: SHUBHODAYAM AND SAHITHYA CHARITRA}
MAX MARKS - 80
TIME:3 Hours

మొదటిభాగం-- లక్ష్యాత్మక భాగం (బహుళైశ్చిక) (40)

భాగం-అ (PART-A)

**(01 అపరిచిత గద్యాంశముల విభాగం)**

1. ఇందులో రెండు గద్యాంశములు ఇవ్వబడుతాయి. అందులో పది ప్రశ్నలు ఉంటాయి. ఒక్క మార్కు చొప్పున మొత్తం పది మార్కులు. 10 X 1= 10

A. మొదటి గద్యాంశము జవాబులు

I. మనిషి జీవితములో విజయము సాధించాలంటే యేది కావాలి?
జ:. C. రెండూనూ

II. కర్షకుడు తాను చేసే వ్యాపారములో యేమి కోరుకుంటాడు
జ:. A. అత్యంత దిగుబడి

III. "గాలిలో దీపం పెట్టి దేవుడా !దేవుడా! నీవే కాపాడు!" అని ఎవరు కోరుకుంటారు?
జ:.. C. నిష్క్రియా పరులు

IV. " ఆరంభించరు నీచమానవులు............" అన్న పద్య సూక్తి లోని వ్యక్తులుఎట్టి వారు?
జ:. D.పై వన్నియూ సరియైనవి

V. పై గద్యాంశములో కష్ట నష్టాలను వేటితో పోల్చారు
జ:. ఇ. కౄర జలచరాలు

B. రెండవ గద్యాంశము జవాబులు

I. చిన్న కథ అనే నామాంతరం కలది ఏది ?
జ:. B. కథానిక

II. సంక్షిప్తత అనగానేమి
జ:. B. సంగ్రహత

III. రచయిత లక్ష్యం నెరవేరునట్లు కథానిక ఎలా ఉండాలి?
జ:. A. సంపూర్ణంగా

IV. అగ్నిపురాణంలో, ధ్వన్యాలోకంలో గద్య కావ్యములు ఎన్ని విధాలు అని చెప్ప బడినది.
జ:. D. ఐదు

V. కథానిక ప్రత్యేక లక్షణం
జ:. A. ఏకాంశ వ్యగ్రత

## (02.**వ్యాకరణ విభాగం**)

2. (A) ఈ క్రింది ఛందస్సు సంబంధిత ప్రశ్నలలో మొత్తం పది ప్రశ్నలు ఉంటాయి. ఎనిమిది ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 8X1=8

<u>ప్రతి యింటన్ ఘనపాఠిలే,చదువు సంప్రాప్తంబు శాస్త్రార్థముల్</u> – అన్న పాదానికి జవాబులు

I. పై పద్యము నందు గణములేవి
జ:.. C. స భ ర న మ య వ

II. పై పద్యము యే చందస్సుకు చెందినది
జ:. A. మత్తేభం

III. పై పద్య పాదమునందు యతి ఎన్నవ అక్షరం
జ:. A. 14

IV. భద్రంబున్నొనగూర్చి లంకపురి గాపాడన్ యముండైన యా------- అను పద్య పాదంలో ప్రాస అక్షరమును గుర్తించండి.
జ:. B. ద్ర

V. ఇన గణత్రయంబు ఇంద్రద్వయంబు హంస పంచకంబు ---------ఇది యే పద్య లక్షణము
జ:. A. ఆటవెలది

VI. తేటగీతిలో గణాలు తెలుపండి
జ:. B . ప్రతి పాదానికి ఒక సూర్య గణం రెండు ఇంద్ర గణాలు. రెండు సూర్య గణాలు

VII. కంద పద్యములో మొదటి రెండు పాదా లలో ఎన్ని గణాలు ఉంటాయి?

జ:. D. ఎనిమిది

VIII. తేటగీతిలో ప్రాస ఎన్నవ అక్షరం
జ:.. C. ప్రాస ఉండదు

IX. శార్దూల పద్యంలో యతి స్థానం
జ:. D . 13

X. చంపకమాల గణములు తెలుపండి
జ:. B. న జ భ జ జ ర

2. (B) అలంకార సంబంధిత ప్రశ్నలలో మొత్తం తొమ్మిది ప్రశ్నలు ఉంటాయి. ఎనిమిది ప్రశ్నలకు జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 8X1=8

I. "హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా" - ఈ వాక్యం నందు విశేషం తెలుపండి.
జ:. A. హనుమంతుడు సముద్రమును లాంఘించెను

II. ఆమె ముఖం చంద్ర బింబం వలె ఉన్నది- అన్న వాక్యం నందు గల అలంకారం యేది
జ:. A. ఉపమ

III. ఆ నగరమందలి మేడలు ఆకాశం అంటచున్నవి -ఈ వాక్యంలో గల అలంకారం యేది
జ:. C. అతిశయోక్తి

IV. హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా
జ:. A. విశేషమును సామాన్య వాక్యము తో

V. ఉపమానం అనగానేమి
జ:. B. పోల్చడానికి ఎంచుకున్న విషయము

VI. సమాన ధర్మం అనగానేమి
జ:. C. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము

VII. రాజు కువలయానందకరుడు-ఇందలి అలంకారమును గుర్తించండి
జ:. B. శ్లేష

VIII. శ్లేషాలంకార లక్షణం తెలపండి
జ:. A. అనేక అర్థాలకు ఆశ్రయ మైంది శ్లేషాలంకారం.

IX. గోరంతలు కొండంతలుగా చేసి చెప్పు అలంకారం ఏది
జ:. C. అతిశయోక్తి

## 03. పరిచిత పద్య, గద్యాంశ విభాగములు

3. ఇందులో ముందుగా పద్య భాగంనుండి రెండు పరిచిత పద్యాంశములు ఉంటాయి. అందులో నుండి ఒక పద్యాంశమును ఎంపిక చేసుకొని సమాధనములను గుర్తించాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 5X1=5

**A. మొదటి** పరిచిత పద్యాంశమునకు జవాబులు
I. ఉక్కివుడు-అను పదము ఎవరిని సూచించును
జ:. C.దుర్యోధనుడు

II. లోలత-అను పదమునకు అర్థము తెలుపండి
జ:. A.పేరాశ

III. ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?
జ:. B.విదురుడు ధృతరాష్ట్రునితో

IV. రాజ్యము దక్కిందని ఎవరు మింగాలని చూస్తున్నారు?
జ:. C. దుర్యోధనుడు

V. ఈ పద్యం యొక్క పాఠ్యాంశం రచించిన కవి ఎవరు?
జ:. B. తిక్కన

**B. రెండవ** పరిచిత పద్యాంశమునకు జవాబులు
I. కరి-అను పదముదేనిని సూచించును
జ:. A. ఏనుగు

II. భూరుహము -అను పదమునకు అర్థము తెలుపండి
జ:. A. చెట్టు

III. ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?
జ:. A.విదురుడు ధృత రాష్ట్రునితో

IV ఈ పద్యానికి శీర్షిక సూచించండి?
జ:. A. కలిసి ఉంటే కలదు సుఖము

V. ఈ పద్యం యే పాఠ్య భాగం నుండి గ్రహించబడినది
జ:. A. విదుర నీతి

**C. పరిచిత గద్యము** చదివి ప్రశ్నలకు సమాధానములు రాయాలి. ఐదు ప్రశ్నలకు అయిదు మార్కులు 5 X 1=5

<u>గద్యాంశము జవాబులు</u>

I. మానవ జీవిత స్వరూప స్వభావాలనూ, మానవ వికాస దశలనూ, మానవుడు సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి రూపాలు యేవి?
జ:. A. భాష, చరిత్ర, సంస్కృతి

II. భాష
జ:. A.మానవుడు కల్పించుకున్నది.

III. సంస్కృతి అని దేనిని అంటాము?
జ:. A. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని సంస్కృతి అంటాము.

IV. నాగరికత అని దేనిని అంటాము?
జ:. B. భౌతికముగా ఎదగడానినే నాగరికత అంటాము.

V. ఇల్లు కట్టుకోవడమును దేనితో సూచిస్తాము
జ:. B .సంస్కృతి

## (04. **సాహిత్య చరిత్ర విభాగం** )

04 . ప్రశ్నలు చదివి, ఇవ్వబడిన ఆరు ప్రశ్నలలో నాలుగింటికి సరియైన జవాబులు రాయాలి. నాలుగు ప్రశ్నలకు నాలుగు మార్కులు. 04X1= 04

I. ఆంధ్ర కవితా పితామహుడు –అన్న బిరుదు ఎవరిది ?
జ:. B. పెద్దన

II. ఖడ్గ సృష్టి రచయిత ఎవరు
జ:. D. శ్రీ శ్రీ

III. దాశరథి గారి రచన
జ:. D. యేదీ కాదు

IV. ఆటజని కాంచె ------అను పద్యం యే కావ్యం లోనిది
జ:. C. మను చరిత్ర

V. శ్రీకాళ హస్తీశ్వర మహాత్మ్యం రాసినది ఎవరు
జ:. C. ధూర్జటి

VI. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను- అన్నది ఎవరు
జ:. D. శ్రీశ్రీ

......................................................................................................

రెండవ భాగం – విషయాత్మక విభాగం (40 MARKS)

(PART-B) భాగం –ఆ

(05. **ప్రధాన వాచకం** )

5. (I) గద్య ,పద్య భాగాలనుండి ఇవ్వబడిన మూడు ప్రశ్నలనుండి రెండింటికి క్లుప్తముగా సమాధా నమును రాయాలి. 02 X 3= 06

పాఠం పేరు,రచయిత /రచయిత్రి పేరు - 1 మా
విష యమునకు - 1మా
శైలి - 1 మా
ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు , రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి. పాఠం పేరు, రచయిత/కవి వివరాలకు - 1 మార్కు, విషయానికి - 1 మార్కు, శైలికి ఒక మార్కు. భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అర మార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

A) బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గు పెట్టింది?

జ. పాల్కురికి సోమన తెలిపిన విధంగా తల్లిలేని పిల్ల వాడైన మహా శివుణ్ణి బెజ్జమహాదేవి స్నానం చే యించడం ,పాలు పట్టడం,వెన్న పెట్టడం ,పసిపిల్లలకుపెట్టినట్లు ఉగ్గును పెట్టడం వర్ణించాలి.

B) మానవతా అంటే ఏమిటి?

జ. కుల మత లింగ వయో భేదములను ఆర్థిక బలమును దృష్టిలో ఉంచుకోకుండా సర్వజనుల సంక్షేమానికి పాటు పడటమే, మానవుడుగా మనడమే మానవత. ఈ మానవతలో సమత్వము, లౌకికీకరణము అనే విలువలుకూడా ఉన్నాయి.

సినారె మానవతను నిర్వచించిన తీరు తెలుపుతూ, అంతరంగపు అట్టడగు పొరలలో బంధించబడిన అంతరాత్మ లాంటి మానవతను వెలికి తీయబడి జలయంత్రములా పైకి చిమ్మబడి శాంతి స్థాపన కావాలి అన్న దాని గురించి రాయాలి.

C) జాతీయోద్యమం లో పాల్గొన్న స్త్రీలను గురించి తెలపండి?

జ. జాతీయోద్యమంలో స్త్రీలు – తిరునగరి జానకీ దేవి –తెలంగాణ విమోచనోద్యమ నవలల్లో స్త్రీ చైతన్యం వంటి వివరాలకు, సరళాదేవి, మేడమ్ బికాజీ రుస్తుం కామా కలకత్తాకు చెందిన విప్లవ పంథా లో శాంతి ఘోష్ , సునీతా చౌదరీ ల పాత్ర కొమెల్ల మెజిస్ట్రేట్ ను చంపడం, డాక్టర్ గా, సాహితీ వేత్తగా సేవలు వంటి విషయ వివరణకు మరియు ఇతరులైన్ బీనాదాస్, ఉజ్వల వంటి వారిని గురించి వివరించాలి.

(II) ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి వంద పదాలలో సమాధనమును రాయాలి. 01X 5= 05

పాఠం పేరు ,రచయిత/రచయిత్రి పేరు - 1 మా
విషయం - 3 మా
శైలి - 1 మా

ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు , రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి. పాఠం పేరు, రచయిత/కవి వివరాలకు 1 మార్కు, విషయానికి 3 మార్కులు, శైలికి ఒక మార్కు. భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

A) భాష-చరిత్ర –సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి ?

భాష,చరిత్ర, సంస్కృతి మానవ జీవిత స్వరూప స్వభావాలను, మానవ వికాస దశలను, మానవుడే సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి మూడు రూపాలు. భాష మానవుడు కలిపించుకున్నది. చరిత్ర అనుభవాల చయనిక.

పాశవిక దశనుండి మనిషి ఉన్నత దశకు ఎడగడమే సంస్కృతి – ఇత్యాదిభావాలను తెలియజేస్తూ రాయాలి.

B) సినారె కవిత్వంలో మానవతా భావాలను వివరించండి ?
పరిమళాల నెవ డా పును పైరగాలి నెవ డా పును

ఎవడాపును మానవతా రవి రు క్కును కవి వాక్కును

కవి పరిచయం తరువాత, "కుల మత లింగ వయో భేదములను ఆర్థిక బలమును దృష్టిలో ఉంచుకోకుండా సర్వజనుల సంక్షేమానికి పాటుపడటమే, మానవుడుగా మనడమే మానవత. ఈ మానవతలో సమత్వము, లౌకికీకరణము అనే విలువలు కూడా ఉన్నాయి. నారాయణ రెడ్డి గారి కవిత్వము ఒక సుక్షేత్రము లాంటిది. విత్తితే చాలు మానవతా ఫలాలు విరియ కాస్తుంది. తమ కవితలలో ప్రాథమిక వ్యక్తిగత విలువలైన స్నేహము, సౌజన్యము, త్యాగము,నీతి మొదలుగా సమిష్టి విలువలైన సమైక్యత, అహింస, శాంతి, సర్వమానవ సౌభ్రా తృత్వము వంటి ప్రపంచ వ్యాప్త విలువల దాకా వ్యక్తము చేసారు. ఈనాటి సమాజములో మానవుడు అలవరుచుకోవలసిన త్యాగము, అహింస వంటి గుణాల ను ఆధారము చేసుకొని ఒక వ్యక్తి యొక్క సంస్కారాన్ని వెలకట్టవచ్చునని చెబుతూ, సహనము, త్యాగము, అహింస ల గూర్చి ఇలా చెబుతాడు.

<u>సహనము:</u> "ఎట్టి వానికి వాని సహనము బట్టి విలువలు రెమ్మవేయును సహనమే సంస్కృతి యటన్న వచస్సు అక్షర లక్ష సేయును" అంటాడు. <u>త్యాగము:</u> త్యాగులకు సంతృప్తి లోకహితమ్మకై బలియగుటలోనే కప్పురమునకు దైవసన్నిధిలో కర్గిపోవుటలోనే ధన్యత" అంటాడు. అదేవిధంగా అహింస గూర్చి చెబుతూ, "కత్తి యొకటే వీరచిహ్నము కాదు సుమ్మీ ధర్మ వీరుని గుండె ముందు పెనుతుపాకి గుండు సైతము బెండు పోవును. అన్న భావాలు రావాలి.

6. ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్ధం రాయాలి. 01X 5= 5

కవి పేరు,పాఠం పేరు, గ్రంథం పేరు 1 మా

అన్వయపూర్వకంగా ప్రతిపదార్ధం 4 మా

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

(I) పద్యం-బెజ్జమహాదేవిలోనిది
జ. బెజ్జమహాదేవి కథ =పాల్కురికి సోమనాథుడు – వృషభ పురాణం – తృతీయాశ్వాసం

ప్రతిపదార్థంలో కవి పేరు, గ్రహించబడిన గ్రంధము మరియు పాఠం యొక్క పేర్లు రాస్తే - 1 మా,
ప్రతి పదార్థం అన్వయ పూర్వకంగా రాస్తే - 4మా

(II) తిక్కన, విదుర నీతి, మహాభారతం ఉద్యోగ పర్వం, ద్వితీయాశ్వాసం - 1 మా
ప్రతిపదార్థం లో కవిపేరు అన్వయపూర్వకంగా రాస్తే - 4 మా

7. సాహిత్య చరిత్రలో ఒక ప్రశ్నకు వందపదాలలో సమాధనమును రాయాలి. 01X 5= 05
కవి జీవితంగురించి - 1 మార్కు
కవి యేవేని రెండు రచనలు అయినా పేరుకొంటే - 1 మార్కు
కవి రాసిన ఒక గ్రంధం నుండి కొన్ని కవితలను లేదా ఒకటి రెండు పద్యాలు ఉదాహరిస్తూ విషయ వివరణ చేస్తే - 3 మార్కులు

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

(I) శ్రీ కాళ హస్తీశ్వర శతకంలోని ఆధునిక భావాలను వివరించండి.
జ. ధూర్జటి కాలం, జీవిత విశేషాలు - 1 మా ,
శ్రీ కాళహస్తీశ్వర శతకం,శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం రచనలను పేర్కొనడం - 1 మా
రాజుల్ మత్తుల్, కొడుకులు పుట్టరటంచు వంటి పద్యాలను ఉదాహరిస్తూ సామాజిక స్పృహ, రాజనీరసం, మూఢనమ్మకాలను త్రోసిపుచ్చుట వంటి భావాలతో సమాధానం ఉంటె - 3 మా

(II) శ్రీశ్రీ రచనలనుపేర్కొని,మహా ప్రస్థానం గురించి రాయండి.
జ. శ్రీశ్రీ కాలం,జీవిత విశేషాలు - 1 మా
శ్రీశ్రీ గారి,మహాప్రస్థానం, ఖడ్గ సృష్టి, అనంతం, సిప్రాలి, సిరిసిరి మువ్వ వంటి రచనలు పేర్కొంటే - 1మా

నేను సైతం, పొలాలన్నీ, ఆనందం ఆర్ణవమైతే వంటి రచనలు అందులో సామాజిక స్పృహ, అభ్యుదయభావాలు, అట్టడుగు వర్గాల, దీనుల, హీనుల ఆక్రందనలు వంటి వాటిని స్పృ షిస్తే వచన కవితల్లోని ఆత్మను తెలిపితే - 3 మా

భాగం –ఇ

8. ఒక ప్రశ్నకు నూట ఇరవై పదాలలో సమాధానమును రాయాలి. 01X 6= 06

రచయిత పేరు – వివరాలు ,నాటకం పేరు - 1 మా

పాత్రల పరిచయం - 2మా

విషయ వివరణకు - 3మా

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు

(I) తొలకరి నాటకం సారాంశం రాయండి.

ఎల్. నరసింహారావు ను నటునిగా, ప్రయోక్తగా, జర్నలిస్టుగా, రచయితగా పరిచయం, భవదీయుడు కాలం పేరుతో స్వాతంత్ర్య పత్రికలో "తెలంగాణ తీరుతెన్నులు" లేఖా సాహిత్యం – ఆదర్శ లోకాలు, గెలుపునీదే, అడుగుజాడలు మొదలగు రచనలు - 1981- నాటక అకాడమీ బహుమతి - గ్రామ వెలుగు గ్రంధాలయ సత్తాపం- రామయ్య, చంద్రం, వీరన్న పార్వతమ్మ, పద్మ మొదలగు పాత్రల పరిచయం, ఆనాటక కాలము నాటి సాంఘిక ఆర్థిక స్థితిగతులను తెలియచేస్తూ మరియు కవి ఈ నాటకం ద్వారా సమాజానికి వ్యవసాయం గురించి ఇచ్చిన సందేశాన్ని- అనగా వ్యవసాయాన్నీ ప్రేమించే పాత తరం రైతుకు ప్రతి నిధిగా రామయ్యను, వ్యవసాయం అంటే గౌర వం లేక బస్తీ విలా సా ల పట్ల మొగ్గు చూపే అతని కొడుకుగా చంద్రాన్ని మరియు వారి పాలేరుగా జీవితమంతా యజమానికి విశ్వాసిగా వీరన్నను మరియు భర్తా కొడుకుల మధ్య నలిగే పాత్రలో తల్లి పార్వతమ్మ పాత్రను, భర్తకు ఎదురు చెప్పలేక పోయే పాత్రలో పద్మ ను మరియు వీరందరి మధ్య సంఘర్షణ చిత్రీకరిస్తూ, వ్యవసాయ మహా త్యాన్ని సందేశం తెలుపాలి.

(II) స్వాతంత్ర్యవాహిని నాటకం పాత్రలను పరిచయం చేయండి.

దాశరథి –22, జూలై .1925,వరంగల్ జిల్లా చినగూడూరు - తల్లి వెంకటమ్మ, తండ్రి రంగాచార్యులు - తిమిరంతో సమరం, పునర్నవం, మహా ఆంధ్రోదయం, గాలిబుగీతాలు, రుద్రవీణ, అగ్నిధార అమృ

తాభిషేకం రచనల రచయితగా పరిచయం, కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు - కవిసిమహా అభ్యుదయ చక్రవర్తి బిరుదులు, సరస్వతి, రాఘవయ్య, రంగనాధం, రంగారావు, వెంకట్రామయ్య, గోపాలం పాత్రల పరిచయం, ఆనాటక కాలము నాటి సాంఘిక ఆర్థిక స్థితిగతులను తెలియచేయాలి. మరియు కవి ఈ నాటకం ద్వారా గాంధీజీ అహింసామార్గంలో భారతదేశములో జాతీయోద్యమాన్ని ఎలా నడిపాడో మరియు తద్వారా సమాజానికి ఇచ్చిన సందేశాన్ని తెలుపాలి.

భాగం-ఈ

09. (I) వ్యాసరచన—ఒకదానికి నూటయాభై పదాలలోసమాధానమును రాయాలి.

01X 7= 07

ఇరవై పంక్తులు ఉండాలి. విషయానికి - 4 మార్కులు

శైలికి - 2 మార్కులు

భాషకు - 1 మార్కు

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా ఒక మార్కు కన్నా ఎక్కువ తీయరాడు.

సరళమైన వాక్యాలలో వ్యాసం ఉండాలి.

వ్యాసములో తప్పక ప్రారంభం, విషయం, ముగింపు, చివరగా సందేశంతో పాటుగా చక్కగా పేరాల విభజన ఉండాలి. విషయ ప్రాధాన్యతను అనుసరించి నిర్వచనాలు, ప్రాధాన్యాలు, ఆపై అంశానికి తగిన విధంగా రకాలు, విధాలు, లాభాలు, నష్టాలు, గణాంకాలు, సామెతల, జాతీయాల, నినాదాల, కోటేషన్ల ఉపయోగం ఉండాలి. పద్ధతులు ఉండాలి. అదేవిధంగా నివారణా మార్గాలు, నియంత్రణ చర్యలు ఉండాలి. ప్రభుత్వ,పాత్ర, పత్రిక, ఎలక్ట్రానిక్ రంగాల పాత్ర విద్యార్థుల పాత్ర వివరించాలి. చివరలో విద్యార్థి తన అభిప్రాయాన్ని రాయాలి.

A) కోవిడ్ సంక్షోభం –భారత్ ఎదుర్కున్న తీరు

కోవిడ్ వచ్చిన తీరు వ్యాపించిన తీరు, దేశవిదేశాల్లో జరిగిన సంఘటనలు, బారినపడ్డ వారి పరిస్థితులు, లాక్డౌన్, సమాజంలో మానవతా పతనం, వలస కూలీల పరిస్థితులు, ఆర్థిక స్థితి గతులలో వ్యత్యాసాలు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ పాత్ర, టీకా రావడానికి జరుగుతున్న కృషి,

ఎదుర్కోవడానికి ప్రభుత్వ చర్యలు, ప్రజలు చూపాల్సిన జాగ్రత్తలు, పోలీస్, పారిశుద్ధ్య కార్మికుల, వైద్య సిబ్బంది సేవలు, వైద్య రంగంలో పరిశోధనలు వివరించాలి.

B) సామాజిక మాధ్యమాలు-దురుపయోగాలు
వాట్సాప్,ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రాం, ట్విటర్, మెయిల్ వంటి వాటిని వివరిస్తూ అవి ఇలా పని చేస్తాయి, వాటి ద్వారా సమాచారం ఎలా వేగంగా పొందవచ్చో తెలియ జేస్తూ, దాని వలన లాభాలను తెలియ జేయాలి. కాని ప్రస్తుత సమాజం లో దాన్ని ఎలా దురుపయోగం చేస్తున్నారో, యువత ఎలా చెడిపోతుందో సోదాహరణంగా వివరించాలి.

C) స్త్రీలపై అత్యాచారాలు – నివారణామార్గాలు
స్త్రీల పైన జరిగే రకరకాల అకృత్యాలను, అవి జరిగే విధానం, ఎందుకు, ఎప్పుడు జరుగుతుంది వివరిస్తూ, దానికి గల కారణాలను సహేతుకంగా వివరించాలి. దీనిని నిరోధించడానికి కుటుంబం, విద్యావ్యవస్థ, ప్రభుత్వం, వివిధ మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ఎలా కృషి చేయాలో వివరించాలి. వీలైతే గణాంకాలు తెలపాలి.

(II) అనువదించండి 01X 6= 06

మక్కీకి మక్కీగా కాకుండ, పేరా మొత్తం చదివి అందులో ఉన్న భా వాన్ని తన స్వంత భాషలో రాయాలి. కొత్తవి రాయకూడదు. ఉన్న భావం పోకూడదు. ప్రతి అంశం రావాలి. ఆత్మ చెడకూడదు.

అలా రాస్తే - 5 మా

భాషా శైలికి - 1 మా

అనువాదం-

భారతదేశానికి మరియు ఈ ఉపఖండానికి వరదలు కొత్త కాదు, అయితే ఇటీవలి సంవత్సరాలలో ఈ సమస్య చాలా ఎక్కువగా దృష్టిని ఆకర్షించింది, ఎందుకంటే ఇది గతంలో కంటే చాలా ఎక్కువ నష్టానికి దారితీసింది. ఆకస్మిక మరియు అధిక భారీ వర్షం కారణంగా సంభవించే ఆకస్మిక వరదల విషయంలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది. భారతదేశంలోని వరదల విషయంలో మన వర్షపాతం యొక్క కాలానుగుణ స్వభావం చాలా ఎక్కువగా ఉంటుంది. రుతుపవనాలు సంవత్సరంలో తక్కువ వ్యవధిలో విస్తరించి ఉంటాయి మరియు తరచుగా వర్షపాతం యొక్క సాంద్రీకృత పరిమాణాన్ని

తెస్తుంది, ఇది భూమి ద్వారా గ్రహించబడదు మరియు మన ప్రధాన నదీ వ్యవస్థలతో కలిపే ప్రవాహాల రూపంలో మాత్రమే బయటకు వస్తుంది. కానీ, వరదలు దేశంలోని ప్రధాన నదులకు మాత్రమే పరిమితం కాదు, తరచుగా చిన్న ఉపనదులు మరియు ప్రవాహాలు కూడా భారీ నష్టాన్ని కలిగిస్తాయి.

------------